సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 7 ఫిబ్రవరి 2024 : పేజీలు 9

## జిహెచ్ఎంసి కార్పొరేటర్లతో మేయర్

# అఖిలపక్ష సమావేశం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జి హెచ్ ఏం సి జనరల్ బాడీ మీటింగ్ నిర్వహణ కోసం నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అధ్యక్షతన కార్పొరేటర్ లతో అఖిల పక్షం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనరల్ బాడీ మీటింగ్ పై చర్చ జరిగినది. సమావేశంలో పార్టీలకు అతీతంగా నగర అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. నగరంలో ఎదుర్కొంటున్న సమస్యల శానిటేషన్, కాంట్రాక్టర్ బిల్లుల చెల్లింపు లేక పనులు చేపట్టేందుకు అవకాశం లేదని పలు సమస్యల పై చర్చించాలని అందుకు అధికారులు కూడా స్పష్టమైన సమాధానం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ కోరారు. అసెంబ్లీ సమావేశాలు అయిన పిదప జనరల్ బాడీ, బడ్జెట్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అందుకు సభ్యులు ప్రశ్నలు పంపించాలని మేయర్ కోరారు ప్రశ్నలు తొందరగా పంపిస్తే మిగతా 2లో





## నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను

# వెంటనే తొలగించాలి



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అమీర్ పేట డివిజన్‌లోని గాయత్రీనగర్‌లో 1.5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన నాలా రీ మోడలింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. చేపట్టిన నాలా అభివృద్ధి పనులలో సగభాగం పూర్తయ్యాయని, అక్రమ నిర్మాణాల కారణంగా పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. నాలా పై ఎక్కడెక్కడ అక్రమ మిగతా 2లో

# అభివృద్ధే లక్ష్యం

### అందుబాటులో ఉంటా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా తనకు ప్రప్రథమ స్థానాన్ని కల్పించిన నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పని చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం 132 డివిజన్ గోదావరి హోమ్స్, గాయత్రి నగర్, బౌద్ధ నగర్ లలో కృతజ్ఞత యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ 85,576 ఓట్ల మెజారిటీ అనేది కేవలం సంఖ్య మాత్రమే కాదని, అది మనము చేసిన అభివృద్ధి, సంక్షేమానికి మిగతా 2లో

## వేసవిలో నీటి సమస్య

# ఉండకూడదు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నూతన క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఇందులో ప్రధానంగా గతంలో ప్రారంభించిన నీటి పైప్ లైన్ల పనులు పర్యవేక్షణకు సంబంధించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. అలాగే ఇంకా ఎక్కడైనా పెండింగ్లో పనులు ఉన్న ఎడల దానిని గుర్తించి వాటికి ఏమైనా నిధులు సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు . నియోజకవర్గంలోని ఎక్కడా కూడా ఎటువంటి సమస్య రావడానికి వీల్లేదని అన్నారు. అంతే కాకుండా రాబోయే ఎండాకాలం పరిగణలోకి తీసుకుని నీటి ఒత్తిడి పెంచాలని గట్టి ఆదేశాలు మిగతా 2లో

# అధికారులతో సమీక్ష సమావేశం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, మేజర్‌న్యూస్ : అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా మున్సిపల్ కార్యాలయం లో కాప్రా సర్కిల్ ఉప కమిషనర్ ముకుంద్ రెడ్డి మిగతా 2లో

# పెద్దల సంరక్షణ కరువైన చిన్నారులకు ధృవీకరణ పత్రాల పంపిణీ

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిల్డ్రన్ ఆఫ్ చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ధృవీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పెద్దల సంరక్షణ కరువై,పేరెంట్స్ లేని ప్రభుత్వ,ప్రైవేట్,



చిల్డ్రన్ హోమ్స్‌లో ఉన్న పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వమే తల్లిదండ్రులుగా జనన,కుల,సదరం సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2700 మంది పిల్లలకు సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందని, సర్టిఫికేట్లను పొందుతున్న చిన్నారులకుకూడ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,బల్దియా కమీషనర్ రోనాల్ రోస్ టీమ్ అంతా కల్సి 2700 మంది పిల్లలకు తక్కువ సమయంలో వివిధ రకాల సర్టిఫికేట్లను అందిస్తున్నందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. శిశు విహార్‌లో తల్లిదండ్రులు,సంరక్షణలేని పిల్లలకు,బా. దృతల నుంచి తప్పించుకున్న వారు ప్రభుత్వం తరపున శిశు విహార్ రక్షణగా నిలబడుతుందని, విద్యా,ఉపాధి, భవిష్యత్‌లో సమాజంలో గుర్తింపులేని వారికి ప్రభుత్వం గుర్తింపు ప్రామాణిక కార్డును ఇస్తుందన్నారు. సంస్థనుంచి ప్రామాణికమైన గుర్తింపు కార్డు పొందుతున్నారని, అందరికి అభినందనలు తెలియజేస్తున్నట్లు, 50 కేంద్రాల్లో 2300 మంది విద్యార్థులు ఉన్నారని, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలు హైదరాబాద్ జిల్లాను మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుం దన్నారు. ఆదరణ తక్కువైన వారు ఆర్థికంగా కుటుం భారం మోయలేని పిల్లలనుకూడ ఈ సంస్థల్లో చేరుస్తున్నారని, ఏవరు కూడా అనాధలుగా ఆభాగ్యులుగా రోడ్డు మీద ఉండకుండా ఈ సంస్థ మరిన్ని సేవలు అందించాలని ఆయన తెలిపారు. నారాయణ సేవా సంస్థాన్ సేవలుకూడ ఎంతో ఆశర్యానికి గురిచేస్తోందని,అంగ వైకల్యం ఉన్న వారికి వారు ఆదుకోని ఆర్టిఫిషియల్ అవయ వాలు అందించి మళ్ళి పునర్ జీవనాన్ని పోస్తుండడం ఎంతో ప్రశంసనీయమన్నారు. జీవితంలో క్రీడలు, సాంస్కృ తిక కార్యక్రమాల్లో యధావిధిగా పాల్గొనేవిధంగా చేస్తున్నారని,మీకుకూడా గుర్తింపు తెచ్చేవిధంగా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ పని చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఏక్కడకూడా అనాధలుగా ఉండి పోయాం, ఆదరణ లేదని ఉందదు,ఏక్కడ ఏవరైనా అనాధలుగా ఉన్న పరిస్థితి ఉంటే వాళ్ళందరిని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ చైల్డ్ కేర్ దృష్టికి తీసుకురావల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఇది అధికారుల బాధ్యత ఒక్కటేకాదు, సామాజీక బాధ్యతకూడా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, వారి బృందానికి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి అక్కేశ్వర్‌రావు,వారి సిబ్బంది, బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్ వారి అధికారులకు,సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలె క్టరు అనుదీప్ దురిశెట్టి,బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్,డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి,జిల్లా అభివృద్ధి అధికారి అక్కేశ్వర్‌రావుతోపాటు స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీలోని మల్లంపెట్ లోని 24వార్డులో రూ 74 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీ తదితర నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృాఎద్ధికి ఎల్లవేలలా కృాఎషి చేస్తానని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించెందుకు నిరంతరం సాయశక్తుల కృాఎషి చేస్తున్నానని తెలిపారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, సీనియర్ నాయకులు ఎంబరి ఆంజనేయులు, బీఆర్ఎస్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, 24వ వార్డు ప్రెసిడెంట్ జి.రమేష్, మాజీ వార్డు సభ్యులు జీ.నరసింహ, బాల క్రిష్ణ, తిరుపతమ్మ, నాయకులు



కోటేష్, శోభన్, కుమార్, డప్పు రము, నందు రాజు, ప్రశాంత్, శ్రీను, విజేందర్, తుకారాం, సాయి రామ్, కరుణాకర్, మనోహర్, జగపతి, రఘు, లాల్ బాబు, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

## ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: వయో వృద్ధులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వయో వృద్ధులు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు తమ ఆరోగ్య పరిరక్షణ విషయంలో కూడా శ్రద్ధ చూపాలని మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సనత్ నగర్ లోని బికెలో గల సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆవరణ లో 6 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజులో కొంత సమయాన్ని జిమ్‌లో కేటాయించడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, కౌన్సిల్ అధ్యక్షులు మాణిక్ రావ్ పాటిల్, కార్యదర్శి యాదగిరి, లింగమయ్య, మాణిక్ రావు, మాజీ అధ్యక్షులు పార్థసారథి, సహదేవ్ గౌడ్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కార్పొరేటర్లతో మేయర్ అఖిలపక్ష సమావేశం




**మొదటి పేజి తరువాయి :**

అధికారులకు పంపించి సమాధానం అధికారులు పంపిస్తానని మేయర్ కార్పొరేటర్ లకు తెలిపారు ఈ అఖిల పక్ష సమావేశంలో బి ఆర్ యస్ కార్పొరేటర్లు శ్యామ ల హేమ, బొన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్, సతీష్, సింధూ రెడ్డి,బి జె పి పార్టీ కార్పొరేటర్లు శ్రావణ్, వంగ మధుసూధన్ రెడ్డి,కాంగస్ పార్టీ కార్పొరేటర్లు రజిత పరమేశ్మర్ రెడ్డి, విజయ రెడ్డి, సి యెన్ రెడ్డి,. ఏ ఐ ఏం ఐ ఏం కార్పొరేటర్లు మీర్జా ముస్తఫా బెగ్, సయ్యద్ మింజ ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి

**మొదటి పేజి తరువాయి :**

నిర్మాణాలు ఉన్నాయో వాటిని ఆయన పరిశీలించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో రోడ్లపైకి నీరు చేరి స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డిసి జగన్, ఇఇ ఇందిర, డిఇ మోహన్, వాటర్ వర్క్స్ జిఎం హరి శంకర్, డిజిఎం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం

**మొదటి పేజి తరువాయి :**అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేకర్,వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య ఉండకూడదు

**మొదటి పేజి తరువాయి :**

జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్పొరేటర్లు తమ పరిధిలో ఉన్న సమస్యలను తెలపగా దానికి సంబంధించి పనులు అధికారులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు . జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సబియా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబురావు, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, అన్ని విభాగాల ముఖ్య అధికారులు అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :** కొలమానమని అన్నారు. ఎన్నికలప్పుడు రాజకీయాల కోసం ప్రజల్లో తిరిగే నాయకులకు కాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ మనకు మంచి చేసే నాయకుడికి మా ఓటు అంటూ మీరు అందించిన ఇంతటి భారీ విజయం నాలో రెట్టింపు ఉత్సాహాన్ని, సంక్షేమం అభివృాఎద్ధి పట్ల బాధ్యతను మరింతగా పెంచాయన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధి చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో గోదారి హోమ్స్ వాసులు ఎస్. తిరుమల రావు, ఎస్.మాధవరెడ్డి, కే. రామాచారి, ఎస్ వెంకటేశం, రాంబాబు, స్వర్ణలత, బబిత, గాయత్రీ నగర్ వాసులు అధ్యక్షులు సుమేర్ సింగ్, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, కోశాధికారి అశోక్ కుమార్, సలహాదారులు జి ఎస్ ఆర్ శర్మ, కాలనీవాసులు సురేష్ కుమార్, శ్రీదేవి, వెంకటేష్, సాహూ, బౌద్ధ నగర్ వాసులు అధ్యక్షులు పి.సుబ్బారావు, ఉపాధ్యక్షులు పి.సుశీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మధు కృాఎష్ణ రావు, కోశాధికారి పి.ముత్యం రెడ్డి, చక్రవర్తి, పాండు, వెంకటేష్, నరసింహ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూధన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, తోకల నాగేష్ రెడ్డి, ఎల్లా గౌడ్, శ్రీకాంత్, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, సమ్మయ్య నేత, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, అరుణా, శ్యామల, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి మృతిపై అనుమానం?

- కేసును పునర్విచారించి దోషులను శిక్షించాలి
- మీడియాతో జ్యోతి తల్లిదండ్రులు బంధువులు



బోరబండ మేజర్ న్యూస్ : గత ఏడాది అక్టోబర్ 13న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు తన ఇద్దరి పిల్లలకు విషమిచ్చి, ఆపై ఆమె ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన ఎంతోమంది మనసులను కలిసి వేసింది. ఈ సంఘటనలో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. ఎంతో పట్టుదల, ఓర్పు తో జీవితంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపనతో ఉన్నతమైన విద్యనభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం పొందిన జి. జ్యోతి అలాంటి ఘాతకానికి పాల్పడే చిన్న మనస్తత్వం ఆమెకు లేదని ఆమె తల్లిదండ్రులు వెంకటస్వామి, లలిత స్పష్టం చేశారు. రెహమత్ నగర్ ఎస్పిఆర్ హిల్స్ లో వారు మీడియా సమావేశం నిర్వహించి కూతురి మృతి పై పలు అనుమానాలను వ్యక్తం చేశారు. జీవితం విలువ తెలిసిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఆమె పలువురికి ధైర్యం చెప్పే స్థితిలో ఉందని, ఆమె ఆత్మహత్య చేసుకునే పిరికితనం ఆమెకు లేదన్నారు. మృతి చెందిన జ్యోతి భర్త అయిన విజయ్ కుమార్ జ్యోతి అత్త మామలు, ఆడపడుచులు కలసి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని జ్యోతి తల్లిదండ్రులు ఆరోపించారు. భార్యాభర్త ఇద్దరు పిల్లలు ఒకే గదిలో నిద్రించేవారని, జ్యోతి మృతిచెందిన సమయంలో భర్త విజయ్ కుమార్ వేరొక గది నుండి ఎందుకు బయటకు వచ్చారని వారు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా జ్యోతి ఆత్మహత్య చేసుకుంటే గది తలుపులు లోపల నుండి మూసి గడియ పెట్టుకుని ఉండేదని, కానీ ఆ సంఘటన జరిగిన సమయంలో గది తలుపులు బార్ల తెరిచి ఉండటం మరింత అనుమానాలకు తావిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టుమార్టం కోసమని తమ వద్ద సంతకాలు



తీసుకొని పోలీసులతో కలిసి కుమ్మక్కై ఆత్మహత్యగా చిత్రీకరించారని వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జ్యోతి మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, మానవ హక్కుల కమిషన్ ,పోలీస్ పెద్దలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా జరిగిన తప్పును సరిదిద్దేందుకు పోలీసులు ప్రయత్నించి, దోషులను కఠినంగా శిక్షించాలని జ్యోతి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం



సోమజిగుడ/మేజర్ న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అనుచిత వాక్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బల్కసుమన్ పైనా పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఖైతాబాద్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నారికేళ నరేష్ అద్వరం లో పిర్యాదు చేశారు .కంప్లైంట్ అనంతరం ఖైరతాబాద్ చౌరస్తా లో బాల్కసుమన్ దిష్టిబొమ్మ ను దహనం చేసి బాల్క సుమన్ కి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట ముఖ్యమంత్రి పై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు ,ఉపయోగించిన బాషా పూర్తిగా అభ్యంతర కరమైనవని అన్నారు. సుమన్ తన స్థాయి కి తగ్గట్లుగా ప్రవర్తించాలని , భవిష్యత్ లో మరో సారి ఇలా ప్రవర్తిస్తే భౌతిక దాడులకు కూడా పార్టీ అభిమానులు పాల్పడతారు అని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సోమాజిగూడ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ ఎస్.కే. షరీఫ్ , డివిజన్ నాయకులు వెంకటేష్ , ప్రభాకర్, దినేశ్ ,బల్లు రాథోడ్ , హరిందర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై మండి పడ్డ నేనావత్ శంకర్ నాయక్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::నేనావాత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో.సింగరేణి కాలనీ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు.నేనావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కొడలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోద్భలంతోనే మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి రేవంత్ రెడ్డిని క్షమాపణ చెప్పాలి.ఖబర్దార్ బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు.ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాలేదని మీ నాయకులు మెప్పు కోసం ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ తెలంగాణ ప్రజలు ఊరుకోరు అని హెచ్చరించారు...

# గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరించిన భావన శ్రీనివాస్

## అభినందనలు తెలిపిన సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, కాలనీ పెద్దలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక సేవకులు, పర్యావరణ ప్రేమికులు, చిరుధాన్యాల పౌష్టికాహార సంస్థ మొదటి ముద్ద వ్యవస్థాపకులు భావన శ్రీనివాస్ ఎన్జీఓస్‌కాలనీలోని గ్రంథాలయానికి విద్యార్థులకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, కాలనీ పెద్దలు భావన శ్రీనివాస్‌ను అభినందిస్తు సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న భావన శ్రీనివాస్ సేవలు యువతకు ఆదర్శనీయమన్నారు. భావన శ్రీనివాస్ గ్రంథాలయానికి అందజేసిన పుస్తకాలు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే పుస్తకాలని ఇలాంటి విలువైన పుస్తకాలను అందజేయం సంతోషదాయకమన్నారు. వీటి ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉపయోగం చేకూరుతుందన్నారు. సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలతో పాటు పేద విద్యార్థులకు తన వంతు సహకారం అందించాలనే సంకల్పంతో గ్రంథాయానికి పుస్తకాలు అందజేసినట్లు భావన శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, ఎన్జీఓస్‌కాలనీ రెసిడె న్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జైపాల్‌రెడ్డి, గ్రంథ పాలకురాలు ఎన్. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్ అవార్డు అందుకున్న

# మల్లారెడ్డి యూనివర్శిటీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ ప్రీతి రెడ్డి

బంజారాహిల్స్ మేజర్ న్యూస్ : మల్లారెడ్డి యూనివర్శిటీ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్ ప్రీతి రెడ్డి ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్ 2024 అవార్డు పొందారు. తెలంగాణా నుండి ఎడ్యుకేషన్ కేటగిరిలో ప్రీతిరెడ్డి ఈ ఛాంపియన్ అవార్డును ముంబాయ్ లో జరిగిన కార్యక్రమంలో మాహారాష్ట్ర గవర్నర్ రమేష్ బయస్ చేతుల వీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇంట్రాక్టివ్ ఫోరం ఆఫ్ ఇండియన్ అకాడమీ నిర్వహించిన ఈ అవార్డుల ఎంపిక సోషల్ వెల్ఫేర్, నేషనల్ సెక్యూరిటీ, స్పోర్ట్స్, సైన్స్ అండ్ ఇన్నోవేషన్, కల్చర్, హెల్త్ కేర్, ఎడ్యుకేషన్ కేటగిరిలో భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్ హెచ్ ఆర్ సి ఇండియా మాజీ ఛైర్మన్ కె జి బాలకృష్ణన్, భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జ్ఞాన్ సుధా మిశ్రా జ్యూరీ బృందం ఎంపిక చేశారు. ఇందులో భాగంగా హైదరాబాదీ ప్రీతిరెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్ లోని తాజ్ దక్కన్ లో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఛాంపియన్ ఆఫ్ చేంజ్ 2024 అవార్డు గ్రహిత ప్రీతిరెడ్డి ని విద్యా, సామాజిక రంగాల కు చెందిన పలువురు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డులు మరింత భాద్యతను పెంచుతాయని, పది మందికి సహాయ పడేందుకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఇంతకు ముందు భారతీయ



సినీ నటి శిల్పాశెట్టి, భారతీయ సినీ నటుడు సోనూసూద్, పద్మభూషణ్ రైతు భారత క్రికెటర్ సునీల్ గవాస్కర్లు అందుకున్న ఈ అవార్డు 2024 లో తనకు కూడా లభినంచడం గర్వంగా ఉందని ప్రీతీ రెడ్డి అన్నారు.


**IN THE COURT OF THE HON'BLE JUNIORCIVIL JUDGE: R.R. DISTRICT. AT: HAYATHNAGAR.**
O.S.NO. 57OF 2024.

Between:
Rama Murthy Lingamgunta& another .....Plaintiffs
And
The Tahsildar Hayathnagar Mandal& another ... Defendants
To,
All Concerned ...Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the legal heirs of deceased Lingamgunta Leelavathi, W/o.Rama Murthy Lingamgunta and Consequently to declare them as the absolute owners and peaceful possessors of the suit schedule property being the legal heirs of deceased Lingamgunta Leelavathi, W/o.Rama Murthy Lingamgunta. The above suit is posted to 28-02-2024. You are hereby summoned to appear before the Hon'ble Court on 28-02-2024, at about 10.30 A.M. either in person or through an Advocate,failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE PROPERTY

All that the part and parcel of the residential House bearing No.5-4/1443, constructed on Plot No.37 (Southern Part), admeasuring 66.22 Sq.yds., having a plinth area of 500 Sq.ft of RCC roof, in Sy.Nos.31/A, 32 & 33, situated at Sharadanagar Colony, Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by:NORTH:House constructed on Plot No.37 Northern Part SOUTH : Plot No.61, EAST: 25' Wide Road, WEST: Plot No.38

(BY ORDER OF THE COURT)
Hayathnagar.
Dt: 04-02-2024
M/s.**HEMANTH PRAVEEN KUMAR**
Advocate& Associates
Plot No.71, Raghavendra Nagar,
Hayathnagar, Hyderabad,
Counsel for the Plaintiffs.



**INTHECOURTOFTHEHON'BLE ADDITIONAL JUNIORCIVILJUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT:: HAYATHNAGAR**
O.S.NO. 27 OF2024

BETWEEN
Channavajhala Ravi Chandramouli and another ...Plaintiffs
AND
VuduguJagadesh and others ...Defendants
TO
ALL CONCERNED

Take notice that the plaintiffs had filed the above suit for Declaration to declare the plaintiffs as legal hairs of Smt.C.Prudhvi Rani Alias C.Pridhu and successor of the suit schedule properties and the suit stands posted to 16.02.2024. if any person or persons having any objections or claims, they have may appear before the above Court on 16.02.2024 at about 10:30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SUIT SCHEDULE"A"PROPERTY

All that the piece and parcel of plot No.30, in Block-C, Admeasuring 267 Sq.Yds, or 223.21 Sq.Mtrs., in Survey Nos. 75 to 79, Situated at Pasumamula Village, Hayathnagar Mandal present Abdullapurmet Mandal, Ranga Reddy District, Under SRO. Pedda Amberpet and Boundedby:NORTH :Plot No.C-31. SOUTH :Plot No.C-29. EAST: 30' WideRoad.WEST :Plot No.C-20.

SUIT SCHEDULE "B"PROPERTY

All that the piece and parcel of plot No.375, in Survey Nos.128 to 132 Admeasuring 400 Sq.Yds, or 334.4 Sq.Mtrs., Situated at Gandhi Nagar-IV, yamanampet Village, under Pocharam Municipality (formerly under Yamanampet Gram Panchayath), GhatkesarMandal,Medchal-Malkajgiri District (formerly Ranga Reddy District), Under SRO. GhatkesarandBoundedby: NORTH :Plot No.388.SOUTH :30' WideRoad, EAST :Plot No.376. WEST: Plot No.374.

(by order of the Court)
Sd/- **D.SREEDHAR,** Advocate,
Flat No.103, Sri Vishnu Sai Nilayam, Sriramahills Colony,
Mansurabad, Saroornagar,
R.R. Disrict. Cell:9000003713.
Counsel for the plaintiffs.

# బషీర్‌బాగ్ చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

- నక్కజిత్తుల కేసీఆర్ తన బానిసలతో ముఖ్యమంత్రిని తిట్టిస్తుండు
- రేవంత్ రెడ్డిపై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోం
- రేవంత్ రెడ్డి సునామీలో బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుంది
- బాల్క సుమన్‌ను తెలంగాణలో తిరగనివ్వం
- సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే కెసిఆర్ కుటుంబం భిక్షమెత్తుకొని బ్రతికేది
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తుంది.
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ వెల్లడి

## కాంగ్రెస్ నేతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నక్కజిత్తుల కెసిఆర్ వెనక ఉండి తన బానిసలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిట్టిస్తున్నాడని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఊరేగిస్తూ, చెప్పులతో కొడుతూ, పెట్రోలు పోసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చేకోలేకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ప్రజల ఆమోదంతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు దూషిస్తూ ఉంటే కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరని కెసిఆర్ ను హెచ్చరించారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో, రేవంత్ రెడ్డి సునామీలో బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోనున్నదని తెలిపారు. కెసిఆర్ బానిస బాల్క సుమన్ నీచమైన చరిత్ర అందరికీ తెలుసునని, ఉద్యమ సమయంలో బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దండుకున్న ఉద్యమ ద్రోహి అని ధ్వజమెత్తారు. మరో మారు బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే తమ కార్యకర్తలు దాడులు చేస్తారని, నగరంలో తిరగనివ్వరని హెచ్చరించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కెసిఆర్ యాదగిరి గుట్ట మెట్ల ముందు బిక్షమెత్తుకుంటూ ఉండేవాడని, కేటీఆర్ నాంపల్లిలోని హోటల్లో చిప్పలు కడిగేవాడని , కవిత మద్యం అమ్ముకుంటూ బ్రతికేదని అన్నారు. తెలంగాణలో నేడు ఉన్నది ప్రజల ప్రభుత్వమని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తుందని అన్నారు. కనుక మరో మారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై నోరు జారితే ప్రజలే బీఆర్ఎస్ పార్టీ నాయకులను బొంద పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజంపుర డివిజన్ అధ్యక్షులు రాహుల్ సింగ్ ,చంచలగూడా డివిజన్ అధ్యక్షులు షాహిద్ ఖాన్, సైదాబాద్ డివిజన్ అధ్యక్షులు చక్రపాణి, బ్లాక్ అధ్యక్షులు గంట కృష్ణ ,సీనియర్ నాయకులు కిషన్ సింగ్, సూర్య ప్రకాష్ ,కాన్ సాబ్ ,కృష్ణ ,శ్రీనివాస్, విజయ్ కాంత్, రాజిరెడ్డి ,యాదిలాల్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎంకు క్షమాపణలు చెప్పకుంటే

# తెలంగాణలో తిరగనివ్వం

### కన్వీనర్ బండి మధుసూదన్ రావు



ఎల్‌బి నగర్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేకుంటే తెలంగాణలో తిరగనివ్వమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు హెచ్చరించారు. మంగళవారం ఎల్బీనగర్ ఏసిపి జానకి రెడ్డికి బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మధుసూదన్ రావు,ఆలేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు బాల్క సుమన్ చేసిన తప్పులను కప్పివుచ్చుకుంటే ఎందుకే ఇలాంటి పనికిమాలిన ఆరోపణ చేస్తున్నారని అన్నారు. చెన్నూరు నియోజకవర్గం లో ప్రజలు బాల్క సుమన్ కు బుద్ధి చెప్పిన సిగ్గు రాకపోవడం శోచనీయమన్నారు. పదేండ్లు దోపిడి దొంగల మీద యుద్ధం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడే అర్హత, స్థాయి నీది కాదని హెచ్చరించారు. పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పులకు బాల్క సుమన్, కేటీఆర్ లు ముక్కు నేలకు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన రాష్ట్ర నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి, వున్న గణేష్, మహేశ్వరం యూత్ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ యాదవ్,రమేష్, శివ, రాజు నాయక్,నబి, సలీం, ప్రేమ్,భాస్కర్, హరి, పింటూ,విప్లవ్, శ్రీకాంత్, సంతోష్ తదితరులు ఉన్నారు.

# గుర్తుకొస్తున్నాయి.... నాటి అనుభూతులు

- దూద్ బౌలిలో చిన్ననాటి మిత్రులతో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి
- అశోక్ కుమార్ యాదవ్ నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి త్రిపుర గవర్నర్ హాజరు
- అశోక్ దాదాతో నాకున్నది మరపురాని బంధమన్న నల్లు ఇంద్ర సేనారెడ్డి



చార్మినార్, మేజర్ న్యూస్: ఢిల్లీకి రాజైనా ఓ అమ్మకు కొడుకే కాదు నాటి చిన్న నాటి మిత్రులకు ఎప్పటికీ మిత్రుడేనన్నది స్పష్టంచేశారు త్రివుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి. బీజేపీ లో అంచలంచలుగా ఎదిగి త్రివుర గవర్నర్ అయిన నల్లు ఇంద్రసేనారెడ్డి మంగళవారంనాడు బీజేపీ రాష్ట్ర నాయకులు సీ.అశోక్ కుమార్ యాదవ్ హైదరాబాద్ పాతబస్తీలోని దూద్ బౌలి లో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రివుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి పాతబస్తీకి చెందిన ప్రముఖులు సన్మానించారు. ఆప్యాయంగా పలకరించారు. అందరితో ముచ్చటిస్తూ ఆత్మీయతను చాటిన నల్లు ఇంద్రసేనారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... మా అన్న.... అశోక్ దాదా, ఆయన్ని నేను అశోక్ దాదా అనే పిలుస్తాను అని పేర్కొన్నారు. తన చిన్ననాటి నుంచి ఇంటర్ చదవే రోజుల నుంచి దాదావు 1968 నుంచి ఆశోక్ దాదాతో తనకు పరిచయముందన్నారు. తాను చేసిన ఏ ఉద్యమమైనా వాటిలో అశోక్ దాదా ప్రమేయం, పాత్ర లేకుండా జరగలేదన్నారు. తాను ఏబీవీపీ, బీజేపీ యువమోర్చాలో అనేక ఉద్యమాలు చేసినప్పుడు తనతోపాటు పనిచేసి పోలీసుల లాఠీ ఛార్జ్ లను ఎదుర్కొన్ని, ఎమర్జెన్సీ సమయంలో తనతోపాటు జైలు జీవితం కూడా గడిపారని త్రివుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి నాటి ఘటనలను స్మరించుకొన్నారు. అంతటి అనుబంధం తనకు అశోక్ దాదాతో అని ఆయన వెల్లడించారు. తాను త్రివుర గవర్నర్ అయ్యాక అశోక్ దాదా ఇంటికి వస్తానని చెప్పగా ముందు ఎమర్జెన్సీ సందర్భంగా నాడు జైలుకెళ్లి కష్టాలు ఎదుర్కొన్న వారి శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన భారత్ సురక్షా సమితి తరవున ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తొలుత రావాలని అశోక్ దాదా తనను కోరారని చెప్పారు. నాడు ఎమర్జెన్సీ కాలంలో పనిచేసి కష్టాలను ఎదుర్కోవారిని కలిపేందుకు కరీంనగర్, జగిత్యాలకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తాను ఇక్కడికి గవర్నర్ గా రాలేదని, తన చిన్న వయస్సులో ఇక్కడి ప్రాంతంలో తిరిగిన వాడిగా వచ్చానని ఆయన పేర్కొన్నారు. ఈ దూద్ బౌలి లో అశోక్ దాదా తండ్రి పాలు అమ్మేవారని, వారి తమ్ముళ్లు ఎంతో చిన్నగా ఉండేవారని, నాడు వారితో కలసి ఈ ప్రాంతంలో తిరిగానని ఆయన నాటి అనుభూతులను పంచుకొన్నారు. తనను సన్మానించిన ఈ బస్తీ వాసులకు, ప్రముఖులకు, కార్పోరేటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి అశోక్ కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు ప్రకాష్ యాదవ్, రవి యాదవ్ మదుక్కర్ యాదవ్, శివానంద యాదవ్, కార్పొరేటర్లు మొహమ్మద్ గౌస్ సున్నం రాజమోహన్, ఎంఐఎం నాయకులు రాజేశ్వరరావు వర్మ, బిజెపి నాయకులు నరేష్, బహ దూర్ వుర నియోజకవర్గ కన్వీనర్ ప్రశాంత్, కస్తూరిబా బాలికున్నత పాఠశాల సిబ్బంది తదితరులు



నర్సాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ శాసన సభ్యురాలు శ్రీమతి వాకిటి సునీత లక్ష్మా రెడ్డి శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి వారి దర్శనార్థం విచ్చేసి స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరము ఆలయ కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తలు వారికి అర్చకులచే ఆశీర్వచనములు, శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేష వస్త్రములు అందించారు

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్చ**

# బోరబండ నూతన సిఐగా కె.ఆదిరెడ్డి



హైదరాబాద్ , మేజర్ న్యూస్: బోరబండ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె.ఆదిరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన నగర కాంగ్రెస్ నాయకులు, గ్రేట్ హైదరాబాద్ బీసీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్.సిఐ ని సత్కరించిన వారిలో వేముల కృష్ణవేణి,రాసాల నరిసింహ,షేక్ షరీఫ్, లక్కాను నాయక్, టిల్లు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు.

# కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో బాల్క సుమన్‌పై ఫిర్యాదు చేసిన సునీల్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్,: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాఖ్యలు ఖండిస్తూ బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ కూకట్ పల్లి ఇన్చార్జ్ జిట్ట సునీల్ యాదవ్ అధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ కృష్ణ మోహన్ పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కలికోట బలరాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ వైస్ ప్రెసిడెంట్ చీటకోరు కృష్ణ, రాహుల్ చూహన్, బాలాజీ నగర్ డివిజన్ యూత్ అధ్యక్షుడు శ్రావణ్, ఎన్ ఎస్ యూఐ కార్యదర్శి రాంచరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బబ్లూ, సోను, కుమార్, ప్రేమ కుమార్, రాజు, శివ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అశోక్ చారీ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ....

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నతీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేట్లు ఉందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ పై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు మంగళవారం జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు చందానగర్ డా.అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై మాట్లాడుతూ.. చెప్పులు చూపించటంపై మండిపడ్డారు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు. చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పి.. వెనక్కి తీసుకోవాలని లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాల్కసుమన్ కు సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేసే అర్హత లేదు బాల్క సుమన్ లాంటి నాయకులు మాట్లాడే బాష తీరు మారకపోతే ప్రజలు తగిన బుద్ధి చెవుతారన్నారు.బీఆర్ఎస్ నాయకుల తీరు...ప్రజలు అసహ్యించుకునేట్లు ఉందని అన్నారు. బీఆర్ఎస్



నాయకుల వ్యవహారాలు చూస్తుంటే...త్వరలోనే జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తిరగబడుతారని,ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని ప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరించాలిని జగదీశ్వర్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ సీనియర్ నాయకులు జేరిపేటి జైపాల్ గారు,శేరిలింగంపల్లి కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మహిపల్ యాదవ్,యాదయ్యా గౌడ్,కటా నర్సింహ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్,రాజు ముదిరాజ్,విజయ్ భాస్కర్ రెడ్డి,సంగారెడ్డి,ఆశీల శివ కుమార్ ,కృష్ణ యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్,హాఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు శ్రీమతి.రేణుక,లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్,చందనగర్ డివిజన్ అధ్యక్షులు అలీ బాబా,చేవెళ్ల లోకసభ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి గౌడ,హరి కిషన్,దుర్గ దాస్, సాయికిశోర, ఇస్మాయిల్, జవీద్, దస్తగిర్, జంగీర్, సాయిదుల్,ఖాజా అజిముద్దీన్,నర్సింగ్ రావు,శివ కుమార్,పాషా,షఫీ,మహమ్మద్ గౌస్, మహిళల మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి, పార్వతి, వహీదా,లలిత,తన్విర్ బేగం,శాంతి, సంగీత,కవిత, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# ముద్దగౌని సతీష్‌గౌడ్ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు హర్షణీయం

### ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ హితం కోరుతు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ సేవా కార్యక్రమాలు హర్షనీయమని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంచి సమాజ నిర్మాణం కోసం, శాంతి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. శ్రీ శివశక్తి అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దే వాలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి ఆధ్యాత్మిక సేవకులు ముద్దగౌని సతీష్‌గౌడ్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అన్నదాన సేవా సమితిని సందర్శించి సేవా కార్యక్రమాలను తెలుసుకున్నారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో భాగంగా శ్రీ శివశక్తి అన్నదాన సేవా సమితి వారు చేస్తున్న అన్నదాన కార్యక్రమం హర్షణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి అన్న దాన సమితి అధ్యక్షులు కాటంరాజు, శివస్వాములు పాల్గొన్నారు.

# పార్క్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం కెపిహెచ్బి ధనలక్ష్మి సెంటర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న పార్కు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో మాట్లాడుతూ పార్కు అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతున్నారని కొనియాడారు. మిగతా పనులు కూడా సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే చివరన కాంపౌండ్ వాల్ నిర్మించి ఆహ్లాదకరమైన మొక్కలు పెంచాలని సూచించారు. పిల్లలు ఆడుకోవడానికి ఇంకా ఏమైనా నూతన పరికరాలు కావాలంటే వెంటనే తెలపాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తూ ప్రతిరోజు కొంత సమయం వ్యయామానికి కేటాయించాలని కోరారు. అందుకే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలతో ప్రతి డివిజన్లోనూ గత 10 ఏళ్లుగా పార్కులు, ఇండోర్ స్టేడియంలు నిర్మించుకుంటూ వచ్చామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో.. ఈఈ సత్యనారాయణ, డిఈ ఆనంద్ అధికారులు పాల్గొన్నారు.

# అవకాశమిస్తే సికింద్రాబాద్‌ను గెలిచి చూపిస్తా వేణుగోపాలస్వామి

### ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేత వేణుగోపాలస్వామి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సమాజ సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చే తనలాంటి వారికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నేత, సీఏ వేణుగోపాల స్వామి కోరారు. మంగళవారం ఆయన సివిల్ సప్లయ్స్, నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్కుమార్రెడ్డిని కలిసి సికింద్రాబాద్ పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా తనకు అవ కాశం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే తాను సికింద్రాబాద్ పార్లమెం టులోని పలు నియోజక వర్గాల్లో పాద యాత్రలు నిర్వహిం చానని త్వరలోనే పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాలు చేయబోతున్నట్లు మంత్రికి ఆయన వివరించారు. అనంతరం వేణుగోపాల స్వామి మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రాకుండా కూడా ఎంతో మందికి తన ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తున్నాని ఎంతో మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని రాజకీయాల్లోకి వస్తే మరింత ఎక్కువ మందికి సేవ చేయాలనే ఆలోచనతోనే తాను సికింద్రాబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేయాలని అనుకుంటున్నానని అన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ జి.వో 142ను రద్దు చేయాలి

## జీవో 142 రద్దు రాష్ట్ర స్ట్రగుల్ కమిటీ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని పటిష్టపరిచేందుగాను మానవ వనరులను హేతుబద్ధీకరించేందుకు గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 142 లోప భూయిష్టంగా ఉందని 142 జీవో రద్దుచేయాలని రాష్ట్ర స్ట్రగుల్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే భవనం నందు ప్రజావాణి లో మంత్రికి ఇచ్చే వినతి పత్రాన్ని ప్రజావాణి నోడల్ అధికారి కి అందజేస్తూ..వైద్య ఆరోగ్య ఉద్యోగుల కు,రాష్ట్ర ప్రజలకు,మొత్తంగా వైద్య ఆరోగ్య రంగానికె గొడ్డలి పెట్టు లాంటి ఈ జీవో 142వెంటనే రద్దు చేయాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలోని అన్ని యూనియన్లు క్యాడర్ ఆసోసియేషన్ లు ఏకతాటి పైకి వచ్చి గత ప్రభుత్వం పైకి ఒత్తిడి తీసుకువచ్చి తాత్కాలికంగా ఆపివేయడం జరిగిందని తెలిపారు.ఇది ఇలా ఉండగా ఈ మధ్య లో కొంతమంది అధికారులు మళ్లీ ప్రభుత్వం దృుష్టి కి తీసుకొని వచ్చి ఈ జీవోను ఇంప్లిమెంటేషన్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని పటిష్టపరిచేందుగాను మానవ వనరుల ను హేతుబద్ధీకరించేందుకు విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 142లోప భూ ఇష్టంగా ఉందన్నారు. వైద్య ఆరోగ్య ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు,మొత్తంగా వైద్య ఆరోగ్య రంగానికె గొడ్డలి పెట్టు లాంటి ఈ జీవో 142 వెంటనే రద్దుచేయాలని కోరారు.మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో అపారమైన అనుభవం ఉన్న, క్షేత్రస్థాయిలో పనిచేసిన వైద్య ఆరోగ్య రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులనుండి క్షేత్రస్థాయి సమాచారాన్ని,సలహాలు సూచనలు తీసుకోకుండ తమ ఇష్టానుసారంగా ఈ జీవోను విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా 4618 పోస్టులను రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాడ్ చేశారు. హేతుబద్ధీకరణ అంటే వైద్య ఆరోగ్య శాఖ కనీసం 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాల ను దృుష్టిలో పెట్టుకొని చేస్తారనుకుంటాం,కానీ రాబోవు తరాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని కమిటీ సభ్యులు అవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో 142 జీవో ద్వారా సివిల్ సర్జన్ స్పెషలిస్టులుగా ఉన్న పోస్టులను సూపర్ న్యూమరిగా పెడుతూ, రాష్ట్ర మాజీ ఉన్నతాధికారి తనకు సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్లను సీనియార్టీతో సంబంధం లేకుండా జిల్లాలకు డిఎంహెచ్ లు గా, ఏడిపియె హెచ్.ఓ గా నియమించడం సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకమని స్పష్టం చేశారు. అంతేకాకుండా నూతన జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో మాత్రం నూతన పోస్టులుక్రియేట్ చేయక పోవడంతో పాటు ఉన్న పారా మెడికల్ సిబ్బంది పోస్టులను ఎత్తివేయడం,సిహెచ్ వోలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ హెల్త్ఎడ్యుకేషన్ చేసిన హెల్త్ ఎడ్యుకేటర్లను పరిగణలోకి తీసుకోక పోవడం ఎంతవరకు సమంజసం. కానీ ఎక్కడ కూడా సమాన నిష్పత్తిలో ఉన్న దాఖలాలు కనిపించడం లేదు, జిల్లాల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా వివిధ క్యాడర్లను విభజించినప్పుడు ఒక్కో జిల్లాకు ఒక్కో క్యాడర్ ను విభజిస్తూ ఇష్ట రాజ్యం గా విభజించారని పేర్కొన్నారు. ప్రజావాణి నోడల్ ఆఫీసర్ స్పందిస్తూ ఈ విషయాన్ని ఆరోగ్యశాఖ కార్యదర్శి దృుష్టికి తీసుకువెళ్లి సమస్యని పరిష్కరించేందుకు కృుషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవో 142 రద్దు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర నాయకులు బానోతు నెహ్రూచంద్,కె.యాద నాయక్ , కొప్పు ప్రసాద్, టి.మాధవ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పసియుద్దిన్ పాల్గొన్నారు.



# రోడ్డు కిరువైపులా ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తప్పవు


- అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించిన జిహెచ్ఎంసి
- రోడ్డును ఆక్రమించడం వల్లే ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి
- పార్కింగ్ లేని హెూటల్ నిర్వాహకులపై భారీ జరిమానాలు
- హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :రోడ్డు కిరువైపులా ఫుట్ పాతులను ఆక్రమించుకొని షెడ్లను వేసుకొని వ్యాపార కార్యకలాపాలు చేపట్టడం వలనే తరచూ ప్రమాదాలు నెలకొంటున్నాయని హస్తినావురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి తెలంగాణ చౌరస్తా నుండి ప్రారంభమయ్యే జడ్పీ రోడ్లో మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోషన్ ఆదేశాల మేరకు డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ ఆధ్వర్యంలో రోడ్డుకుఇరువైవులా ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు ఆపరేషన్ చేపట్టారు. ముందస్తు చర్యగా కాలనీల సంక్షేమ సంఘం నాయకులు పోలీస్ సిబ్బంది సహాయంతో జిహెచ్ఎంసి సిబ్బంది తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని జెడ్పి రోడ్ సాగర్ రోడ్డు ను ఇటు టీకేఆర్ కమాన్ వద్ద శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వెళ్లే ప్రధాన రహదారి కి అనుసంధానమైనదని, దానికి తోడు ప్రయాణ సమయం కలిసి రావడంతో వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారని అన్నారు. పెరిగిన వాహనాల రద్దీతోపాటు వ్యాపార కార్యకలాపాలు చేపట్టే నిర్వాహకులు రోడ్డు ను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో తరచూ ప్రమాదాలు నెలకొంటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



పార్కింగ్ లేని హోటల్ నిర్వాహకులకు భారీ జరిమానాలు విధించినట్టు తెలిపారు. నేటి నుండి రహదారుల వెంట ఫుట్పాత్తులు ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.




ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బి.యన్.రెడ్డి నుండి భూపేష్ గుప్తా నగర్ వరకు జెడ్పి రోడ్లో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీ వల్ల రోడ్డు చిన్నగా ఉండటం వల్ల ఫుట్ పాత్ ఆ క్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ఇక ముందట అలాంటి పరిస్థితి లేకుండా రోడ్డు ప్రమాదాలను నివారించుటకు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకొని పక్షాన స్వయంగా జిహెచ్ఎంసి రంగంలోకి దిగి సిబ్బందితో కలిసి తొలగించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకటేష్ ,డిసి సర్కిల్ 4 దశరథ్ ,టిపిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వర్ ,శానిటేషన్ సూపర్వైజర్ హనుమంతరావు ,నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శశిధర్ రెడ్డి,మమత ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక కాంపిటీషన్‌లో ప్రతిభ చాటిన నిఖిల్ సాయి

- అరుదైన అవార్డు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, గురువులు
- శుభాకాంక్షలు తెలిపిన విశ్వకర్మ నాయకుడు కౌలె జగన్నాథం





వనస్థలిపురం,మేజర్న్యూస్ః పూణెలోని సింబోసిస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన శ్లోక కాంపిటీషన్స్‌లో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మనుమడు నిఖిల్ సాయి అరుదైన రికార్డు సాధించారు. కాంపిటీషన్స్‌లో నిఖిల్ సాయి ఉత్తమ ప్రతిభ కనబర్చి అవార్డు పొందారు. దీంతో కుటుంబ సభ్యులు, గురువులు హర్షం వ్యక్తం చేస్తు నిఖిల్ సాయిని అభినందించారు. ఈ సందర్భంగా కౌలె జగన్నాదం మాట్లాడుతూ తన మనుమడు నిఖిల్ సాయి చిన్న వయస్సులో శ్లోక పఠనంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విద్య నేర్పిన గురువులతో పాటు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావడం సంతోషదాయకంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో అభ్యాసం చేస్తే సాధించలేనిది లేమీ లేదన్నారు. చిన్న తనంలోనే సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తు శ్లోకాలను అభ్యసించి శ్లోక పఠనంలో ఉత్తమ ప్రతిభ కనబర్చడం ఎంతో సంతోషదాయకమన్నారు.

# కేపీహెచ్‌బి కాలనీలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మను కెపిహెచ్బి కాలనీ కాంగ్రెస్ పార్టీ నేతలు మంగళవారం దగ్ధం చేశారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేటట్లుగా ఉందనీ ధ్వజమెత్తారు.మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సంస్కార హీనంగా మాట్లాడారని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి చెప్పు చూపించడం మీ దురహంకారానికి నిలువెత్తు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. సుమన్ తన స్థాయిని మరిచి ముఖ్యమంత్రినీ విమర్శించడం తగదన్నారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్కసుమన్ వెంటనే ముఖ్యమంత్రి కి క మాపణ చెప్పి, ఆయన మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి



ఎలక్షన్ కోఆర్డినేటర్ జుట్టా సునీల్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిష్టి , ఫణీంద్ర , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, నాయకులు మల్లి, రాజు, సతీష్, విష్ణు, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ తన మాటలను వెనక్కి తీసుకోవాలి

**ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలి**

**ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ఎల్బీనగర్ నియోకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టి పిసిసి ప్రతినిధి జక్కిడి ప్రబాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ కూడలిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ నాయకులు ప్రజల సొమ్మును అక్రమంగా తిని, కండ కావరంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బాల్క సుమన్ చేసిన మాటలకు తెలంగాణ సమాజం సిగ్గుపడుతుందన్నారు. వెంటనే బాల్క సుమన్ తన మాటలను వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో బాల్క సుమన్‌పై తగిన కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కళ్లెం నరసింహారెడ్డి, మాజీ కో ఆప్సన్ సభ్యులు శాలిని, మహిళా నాయకులు శైలజారెడ్డి, నాయకులు సత్యనారాయణ, జైపాల్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రకాష్, రాజేశ్వరి, రజనీరావు, భాను, రాణి, రత్నకుమారి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన సాక్షర భారత్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర సాక్షర భారత్ ఉద్యోగుల సంఘం డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో తొలగించిన సాక్షర భారత్ కు చెందిన 443 మంది మండల కోఆర్డినేటర్ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సాక్షర భారత్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఎం కృష్ణంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్బాగులోని ప్రెస్ క్లబ్లో 33 జిల్లాల నుంచి తరలివచ్చిన ఉద్యోగులతో కలిసి ఏర్పాటు చేసిన సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు మెడతనపల్లి సురేష్ తో కలిసి వారు మాట్లాడారు. 2009లో దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సాక్షర భారత్ ప్రోగ్రాం కింద తెలంగాణలో 17,863 మంది ఉద్యోగులను నియమించిందని అన్నారు. ఇందులో మండల కోఆర్డినేటర్స్ ఉద్యోగులు 443 మంది ఉద్యోగులు నియమించబడ్డారని తెలిపారు. అనంతరం వచ్చిన బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు వీరిని అర్ధాంతరంగా ఉద్యోగాల్లో నుంచి తొలగించిందని అన్నారు. దీంతో తమకు ప్రత్యామ్నాయ ఉపాధి లేక, ఉన్నత ఉద్యోగులమైన ప్రభుత్వాల అండ లేకపోవడంతో గత పది సంవత్సరాలుగా దుర్భరమైన జీవితాలను గడువుతున్నామని వివరించారు. భారత్ జోడోయాత్ర సమయంలో పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి సహాయంతో రాహుల్ గాంధీకి తమ సమస్యలను వినతి పత్ర రూపంలో వివరించామని అన్నారు. ఈ సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే తమకు ప్రభుత్వ శాఖలలో తమ సీనియారిటీకి అనుగుణంగా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాడని గుర్తు చేశారు. గతంలో తాము యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా పార్కులో ధర్నా కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు. ఆ సమయంలో ఎమ్మెల్యేలుగా ఉన్న బట్టి విక్రమార్కు, సీతక్క , శ్రీధర్ బాబులు తమ తరువున నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేఖలు కూడా రాశారని గుర్తు చేశారు. అయినా నాటి బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని ఆవేదన చెందారు. ప్రస్తుతం రాష్ట్రంలో తమకు హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న స్థానాల్లోకి తమ అర్హతలను బట్టి ఉద్యోగులుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హామీ మేరకు తమను తక్షణమే ప్రత్యామ్నాయ ఉద్యోగాల్లో భర్తీ చేయాలని కోరుతూ చిత్రపటానికి జగ్జీవన్ రావ్ విగ్రహం ఎదుట పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాము గౌడ్, శ్రీనివాస్, మహిళా ప్రతినిధి స్నేహలత, చంద్ర గౌడ్, వినోద్, రవి కుమార్ యాదవ్ ,నరేందర్, భీమన్న ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గానసభలో కవి సమ్మేళనం



ముషీరాబాద్,మేజర్న్యూస్ : రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి 72వ పుట్టి నరోజు వేడుకలు నేడు త్యాగరాయగానసభలో సాయంత్రం 6గంటలకు నిర్వహి స్తున్నారు. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా హాజరవు తున్నారుగానసభ అధ్యక్షుడు .కళావీఎస్ జనార్ధనమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరుగ నుంది. ఈ సందర్భంగా సుమారు 30మంది కవులతో కవిసమ్మేళనం సాహి త్యసభ నిర్వహిస్తున్నారు. కవి రఘుశ్రీ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, స్థానికంగా ఇలాంటి సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీలోని బహదూర్ పల్లిలోని 10వార్డులో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు స్థానిక కౌన్సిలర్ బొంనునురి నవనీత శ్రీనివాస్ రెడ్డితో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. అనంతరం కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, యస్వి సురేందర్ రెడ్డి, ఎక్స్ ఉప సర్పంచ్ రాఘువేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ వైస్ ప్రసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మునిసిపల్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, నాయకులు పి.వి.రావు, మహిపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, యాదిరెడ్డి, శేఖర్ యాదవ్, వెంకటేష్, రాము, హరీష్, రాజేష్, లడ్డు, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అడుక్కునే పిల్లలను-ఇల్లులేని పిల్లలను గుర్తించడంలో
# రెవెన్యూ-పోలీస్-శిశు సంక్షేమ శాఖలు ప్రధాన భూమిక నిర్వహించాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బిక్షాటనం చేసే పిల్లలను,ఇల్లులేని పిల్లలను గుర్తించడంలో రెవెన్యూ,పోలీస్, శిశు సంక్షేమ శాఖలు ప్రధాన భూమికను పోషించాలని,ఈ శాఖల అధికారులతో టీమ్‌లను ఏర్పాటు చేసి,పకడ్బందిగా వీరిని గుర్తించి, పిల్లల సంరక్షణ కేంద్రాలకు చేర్చాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కమాండ్ కంట్రోల్‌లోని నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారుల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ పిల్లల సంరక్షణ కేంద్రాలు నగరంలో ఉన్నాయని,అడుక్కునే పిల్లలను గుర్తింఇ వీటిలో చేర్చాలన్నారు. చట్ట ప్రకారం వారిని సంరక్షించాలని,నగరంలోని రైల్వే స్టేషన్లు,ఇతర ప్రాంతాల్లో ఈ రకమైన పిల్లలు ఏక్కువగా ఉంటారని,ఆ ప్రదేశాలమీద పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తే, చాలా వరకు తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ సీనియర్ సిటిజన్స అంగవైకల్య కార్యదర్శి వాకాటి కరుణ,శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ నిర్మలతోపాటు సంబంధిత జిల్లా అధికారులు,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లను సత్ప్రవర్తన కోసం 50 వేల రూపాయల పూచికత్తులను సమర్పించాలని ఆదేశించిన నగర సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: శాంతి భద్రతల పరిరక్షణ చర్యల లో భాగంగా హైదరాబాద్ కమిషనరేట్ లోనీ పలువురు రౌడి షీటర్ లను బైండోవర్ చేశారు నగర సిపి కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి. అందులో భాగంగా బంజారా హిల్స్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సంబందం వున్న ఐదుగురు రౌడీ షీటర్ లకు 50వేల పూచీకత్తు ను సమర్పించాలని ఆదేశించారు. ఒక సంవత్సరం పాటు శాంతిభద్రతలు మరియు మంచి ప్రవర్తన కోసం రౌడి షీటర్ లను బాండ్ లతో కూడిన సెక్యూరిటీ బాండ్లను అమలు చేశారు. బంజారా హిల్స్ పోలిస్ స్టేషన్ పరిధిలో సయ్యద్ మజీద్ బెంగాలీ డాక్టర్, రౌడీ షీటర్. మొహ్మద్ రౌడీ షీటర్ నేముతుల్లా మొహమ్మద్.అమెర్ టార్జాన్. మీర్జా హరూన్ బేగ్ మీర్జా, రౌడీ షీటర్. సయ్యద్ ఐజాజ్ గోలి గాల్ కట అజాజ్, ఆసిఫ్ నగర్ యొక్క రౌడీ షీటర్. సయ్యద్ సాజీద్ సాదిక్, రౌడీ లు బాండ్ లు సమర్పించాలి అని సిపి ఆదేశాలు జారీ చేశారు.




## ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన
# రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : రాజ్యసభలో మాట్లాడుతూ వై.యస్ .ఆర్.సి.పి రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి త్వరలోనే ప్రభుత్వ తెలంగాణ ప్రభుత్వం కూలిపోతుందని చేసిన వ్యాఖ్యల ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత తో కలిసి బంజార హిల్స్ పోలిస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ రాఘువ కి , జూబ్లీ హిల్స్ పోలిస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రెడ్డి కి పిర్యాదు చేశారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ ) . అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాజ్యసభలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యానించిన విషయం లో అనేక రకాల అనుమానాలు వున్నాయని , ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాన్ని కుల దోసెందుకు అనేక రకాల కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు . ఒక ఎం.పి ప్రభుత్వం కూలిపోతుందని స్వయంగా పార్లమెంట్ స్థాయిలో మాట్లాడిన కూడా కేంద్రం లోని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దారుణం అని అన్నారు. ఎందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విషయం లో మౌనం వహించింది అని , వెంటనే విజయ సాయి రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం లోని డివిజన్ల అధ్యక్షులు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

## మండిపడ్డ ఐఎస్ సదన్ డివిజన్. మాజీ అధ్యక్షుడు దాస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యల పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోద్భలంతోనే బాల్క సుమన్ అలా మాట్లాడారని ఐఎస్ సదన్ డివిజన్ మాజీ డివిజన్ అధ్యక్షుడు ఎన్.దాస్ అన్నారు.కేసీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సింగరేణి చౌరస్తాల కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ ఒక బాధ్యత గల ముఖ్యమంత్రి పదవీ లో ఉన్న రేవంత్ రెడ్డిని.చెప్పుతో కొడతా అని నోటికి వచ్చినట్లు అసభ్యకరంగా భాష మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ పై మండిపడ్డారు.అధికారం పోయిందనే ఫ్రాస్ట్రేషన్ లో బిఆర్ఎస్ నాయకులు అహంకారంతో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.బిఆర్ఎస్ నాయకులు తమ వైఖరి మార్చుకోకపోతే .రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, దేవి, సరోజ, ఇందిరా, అలివేలు, కృష్ణవేణి, అంజమ్మ పాల్గొన్నారు..

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అలాగే స్థానికంగా పెండిం గ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్. ఈ సత్యనారా యణలతో కలిసి ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, కావాల్సిన నిధులు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్ లు, పార్క్ ల అభివృద్ధి, ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ, రోడ్ ప్యాచ్ వర్క్స్, విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు, వాటి తొలగింపు, లేక్ డెవలప్మెంట్, వంటి విషయాలపై ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, ఆయా విభాగాల అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట ఇందిరా గాంధీ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై అసభ్యంగా మాట్లాడి చెప్పు చూపించినటువంటి బల్క సుమన్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. తదనంతరం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాషిపాక యాదగిరి మాట్లాడుతూ బాల్క సుమన్ వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెంట్ కార్పొరేటర్ విద్యా కల్పన ఏకాంత గౌడ్, ముద్దంగుల ముకయ్య, వెంకటస్వామి సాగర్, అల్వాల భాస్కర్, పరశురాములు, రమేష్, దుర్గారావు, డాన్ వెంకటేశ్, నాగుల , మల్లేష్, రాజు , మనీ , ఆర్ లక్ష్మి , రాఘువులు, షేక్ హయత్, నాగరాజు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**● ఏజెన్సీ వ్యవస్థ రద్దుచేస్తే ఉద్యోగులకు లాభం ● తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం**



ముషీరాబాద్/రవీంద్ర భారతి,మేజర్ న్యూస్ :తెలంగాణ ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆత్మీయ సమావేశం పులి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రవీంద్రభాంతిలో జరిగింది.అన్ని జిల్లాల నుండి అన్ని ప్రభుత్వ సంస్థల ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తునపాల్గొ న్నారు.10యేళ్ళ నుండి 30యేళ్లుగా ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తూ చాలీచాలని వేతనాలతో తాము జీవనం కొనసాగిస్తున్నామని వారు కన్నీరుమున్నీరు అయ్యారు.ఉద్యోగ భద్రత లేదని,3-4నెలల వరకు జీతాలు రావడం లేదన్నారు.సమనపనికి సమాన వేతనం ఇవ్వాలని,ఆత్మగౌరవం కోసం పోరు చేస్తున్నామని ఉద్యోగులు పేర్కొన్నారు.ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం లేకుండా ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను పెంచవచ్చునని ,డిపార్ట్ మెంట్ నుండే ఉద్యోగులకు వేతాలు ఇవ్వాలని దీంతో 1లక్షా 50వేల మంది ఉద్యోగులకు న్యాయం జరుగుతు ందన్నారు. చిన్నచిన్న కారణాలకే ఉద్యోగాలనుండి తమను తొలగిస్తున్నారని ,శ్రమదోపిడీ జరుగుతుందని ఉద్యోగులు వాపో యారు.ఐక్యతతో సమస్యలను సాధించుకోవ చ్చునని అన్నారు.మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు.ఉద్యోగవిరమణ అనంతరం,లేదా ఉద్యోగి ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షల ఎక్స్‌గ్రేషియా ,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఉద్యోగసంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు..ప్రొ.కోదండరామ్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, తీన్మార్ మల్లన్న ,నర్సన్న,తిప్పర్తి యాదయ్య మున్సిపల్ ఉద్యోగసం ఘాల జేఏసీ నేత,ఐఎన్‌టీయూసీనేతలు వెంకటేశ్వర్‌రెడ్డి,కాళోజీ శ్రీనివాస్,ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగసంఘాల నేతలు పాల్గొన్నారు.మహిళా ఉద్యోగులు చాలా అవమానాలకు గురవతున్నారని మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ ంలో క్రియాశీలకంగా పాల్గొన్నతాము 10యేళ్ళ టీఆర్ఎస్ ప్రభుత్వంలో తమకున్యాయం జరగలేద న్నారు.అధికారులు,అధికారపక్షనేతలు తమ సౌకర్యవంతమైన విలాసాలను తగ్గించుకుంటే ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం జరుగుతుం దని,గతప్రభుత్వం తమ విలాసాలకే పాధాన్యం ఇచ్చిందని ఉద్యోగులు ఆరోపించారు. ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులకు అతిథులుగా హాజరైననేతలు ఉద్యోగు లకు సంఘీభావం తెలిపారు.ప్రతిరోజు కొనసాగే పనిని ఔట్‌స్సోర్సింగ్‌కు అప్పగించవద్దని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నాయని ప్రొ.కోదం డరామ్ పేర్కొన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టు ఆదేశాలు ఉన్నాయన్నారు.ప్రతినెల 1వ తేదీనే వేతనాలు రావాలని కోరారు.మధుయాష్కి మాట్లాడుతూ ఉద్యోగులకు తన మద్దతు ఉంటు ందన్నారు.బీఆర్ఎస్‌నేతల అవినీతిని ఆయన సోదాహరణంగా వివరిం చారు.ప్రజల భాగస్వామ్యం తోనే దేశం అభివృద్ధి ఆధారపడి ఉందని కాంగ్రెస్ అధినేత రాహుల్ జోడో యాత్రలో పేర్కొన్నారని తెలిపారు.తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఔట్‌స్సో ర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. భాగ్య,జీ. రవేశ్,రాంచందర్,పద్మశేఖర్‌రెడ్డి,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.మెదక్, ఖమ్మం, నల్గొండ, హుస్నాబాద్..తదితరప్రాంతాల నుండి ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

# మంజీరా పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డిని కోరిన జగదీశ్వర్ గౌడ్



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు చెప్పటిన మంజీర పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మంగళవారం హైదరాబాద్ జలమండలి అధికారి ఏం.డి సుదర్శన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మంజూరు చేయాలని,హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు మంజీర రోడ్డులో చేప్పట్టిన పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరామని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో,మున్సిపల్ శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో అభివృఎద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,మంజీర పైప్ లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చెప్పటడం జరుగుతుందని వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.

# హైదరాబాద్ లారీ సప్లయర్స్‌కు స్థలం కేటాయించండి

**●ఎమ్మెల్యే దేవిరెడ్డికి అసోసియేషన్ సభ్యుల వినతి ● పరిష్కారం చూపిస్తానన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసరుకు రవాణా కోసం లారీలను సప్లై చేసుకుంటు జీవనోపాది పొందుతున్న తమ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం చేసుకునేందుకు తగిన స్థలం కెటాయించేందుకు కృషి చేయాలని అసోసియేషన్ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే దేవిరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. తాము మొదట్లో గోషామహల్ ప్రాంతంలో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేసుకునే వారమని, పెరిగిన ట్రాఫిక్ ఇబ్బందుల మూలంగా సిటీ బయటకు రావడం జరిగిందని, ఈ విషయాన్ని అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా ఆటోనగర్ నందు కొంత మంది పేరుయ మీద ప్లాట్స్ మంజూరు చేశారని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా అటోనగర్ అడ్డాగా వ్యాపారం చేసుకుంటున్నామని, ప్రస్తుత ం ప్రభుత్వం ఇప్పుడు ఇక్కడ నుంచి ఖాళీ చేయిస్తున్నారని ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. సరుకు రవాణా కోసం లారీలను సరఫరా చేస్తు జీవనోపాది పొందుతున్న తామంతా ఒకే చోట వ్యాపారం చేసుకునే విధంగా స్థలం కెటాయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లారీ సప్లయర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన బూత్ స్థాయి మీటింగ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ లో పార్లమెంటరీ ఎన్నికల బూత్ స్థాయి మీటింగ్ మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకర్గాని 10 కోట్ల నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృఎతజ్ఞతలు తెలియజేసారు. నియోజకవర్గానికి కేటాయించిన 10 కోట్ల నిధులను ఒకొక్క డివిజన్ కి కోటి రూపాయలతో 20శాతం స్కూల్స్, 10శాతం నీటి సమస్యలు 70శాతం నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్స్, ప్యాచ్ వర్క్, కమ్యూనిటీ హాల్స్ వంటి వాటికి ఉపయోగిస్తా మని తెలియజేసారు. నియోజకవర్గంలో తలెత్తిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జలమండలి ఎండిని కలిసిన ఈఎస్‌సిఐ బృందం

**ఎండికి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన ఈఎస్‌సిఐ డైరెక్టర్ జి. రామేశ్వరరావు**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వరం తమ బృఎందంతో కలిసి మంగళవారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ ని ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డైరెక్టర్ రామేశ్వరం ఎండి తో మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో జరుగుతున్న విప్లవాత్మక కార్యక్రమాలైనా ఎస్పీజీఎస్ శిక్షణ కార్యక్రమాలు , ప్రాజెక్టులకు సంబంధించి ఒక కాపీని అందజేశారు.జలమండలి ఎండి ఈఎస్సిఐ గురించి తెలుసుకొని సంతోషించి, శిక్షణ కార్యక్రమాలలో ఈఎస్ఎని ప్రశంసించారు. అదేవిధంగా రెండు సంస్థల పరస్పర ప్రయోజనం కోసం స్నేహ సంబంధాన్ని పెంపొందించుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తమ ఈ ఎస్సిఐ కాలేజీని సందర్శిస్తానని హామీ ఇచ్చారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా గెలుపొందిన దానం శివగుప్త



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 129 సూరారం డివిజన్ పరిధిలోని శ్రీ కృాఎష్ణ నగర్ లో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలలో దానం శివగుప్త (చక్రం పానెల్ ) 135 ఓట్ల మెజార్టీతో అధ్యక్షునిగా గెలుపొందారు. ఈ సందర్భంగా మంగళవారం కుత్బుల్లాపూర్ గ్రామంలోని సిపిఆర్ కాలనీలో గల కె.యం.ప్రతాప్ నివాసంలో శ్రీ కృాఎష్ణా నగర్ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు దానం శివగుప్త, చక్రం పానెల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల, శాలువాతో సత్కరించినారు. ఈ సందర్భంగా విశాల్ నూతనంగా ఎన్నికైన చక్రం పానెల్ వారిని అభినందిస్తూ, శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం విశాల్ మాట్లాడుతూ అభివృాఎద్ధి పనులకు సంక్షేమ సంఘం వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో చక్రం పానెల్ సభ్యులు లక్ష్మణ్, అభిలాష్, బషీర్, కృాఎష్ణారెడ్డి, యాదయ్య, శీను, నవీన్, యోగి, శివ నాయక్, శంకర్ గౌడ్, లత, లక్ష్మి, కవిత, షీలా, దేవి తదితరులు పాల్గొన్నారు.

# 19వ సామూహిక వివాహ్ సమారోహ్ కార్యక్రమంలో పాల్గొనాలంటూ డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్కకు ఆహ్వానం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీ హైదరాబాద్ కచ్ కడ్వా పాటిదార్ సమాజ్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదిన వసంత పంచమిని పురస్కరించుకుని 19వ సామూహిక వివాహ్ సమారోహ్ కార్యక్రమంలో పాల్గొనాలంటూ రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క,ఆయన సతీమణి నందినీ మల్లులను ప్రత్యేకంగా ప్రగతి భవన్‌లో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, ట్రస్టీ రిధేష్ జాగిర్దార ఆర్.కె.జైన్, నిఖిల్ పోపట్,కాంతిలాల్ పటేల్, హంసరాజ పటేల్‌లుకల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

# 10న ఆరాధన-సంస్థ'టీవీ న్యూస్ ప్రజెంటర్స్2023పురస్కారాలు' ప్రదానం



ముషీరాబాద్‌మేజర్‌న్యూస్ ః 'కళయే దైవం'- నినాదంతో పనిచేస్తున్న ఆరాధన-సంస్థ'టీవీ న్యూస్ ప్రజెంటర్స్2023పురస్కారాలు' ప్రదానోత్సవం ఈనెల 10న మ.2గం.లకు చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించ నున్నారు.ఈమేరకు సంస్థ వ్యవస్థాపకులు,జర్నలిస్టు లోకం కృష్ణయ్య ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.జస్టిస్ రామలింగేశ్వరరావు, జి.హనుమం తరావు ,లంక లక్ష్మీనారాయణ,ఇనుగాల యుగేంధర్‌రెడ్డి,కే. విజయ లక్ష్మి,బీరం ఇంది రారెడ్డి ,ఓలేటిపార్వతీశం, డా.చిల్లారాజ శేఖర్‌రెడ్డి, ఉమర్‌ఖాన్,శైలజ అతిథు లుగా పాల్గొంటారు.సప్తస్వర మాధురి- గాయని లలితారావు ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి ఉంటుం దన్నారు.లోరం కృష్ణయ్య,చంద్రశేఖర్,ఎంఎ హమీద్ అవార్డు కమిటీ గా వ్యవహరి ంచారు.16మంది వివిధ టీవీ ఛానల్స్‌కు చెందిన న్యూస్‌ప్రె జెంటర్స్ కు అవార్డులు ఇస్తున్నామని లోకం కృష్ణయ్య తెలిపారు. పలువు రు సీనియర్ న్యూస్ ప్రెజెంటర్స్‌కు జీవితసాఫల్యపురస్కారాలను ప్రదానం చేస్తామన్నారు.

# యుద్ధానికి ముందు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః దేశంలో లోపలా బైటా జరిగేఅధినేతలవైఖరుల్ని కవి ఆర్ద్ర ఈ విధంగా వివరించారు ఓప్రకటనలో..ఇది మీకోసం..."మానవహారం..ప్రేమనవ్వుల వాన! కళ్ళముందుగూగుల్ లోకం నిజాల్ని తెలిపోయే మేఘాల్ని చేస్తుంది.ఏ దేశమైనా లోపలాబైటా యుద్ధమే చేస్తుంది.'ప్రజలు'.. ఇరపక్షాలు పంచుకునే సైన్యం.అధికారం..సామ్రాజ్యం పంచుకునే నేతలకు దయ లేదు.మారణహోమంలోబలైపోయే మనుషులు పావులే!ఏ జెండా వెనుక ఏ సిద్ధాంతాలు రాసుకుంటే ఏమి? యుద్ధం ప్రత్యక్షమై వీధికి చేరినప్పుడే శోకం! అప్పటిదాకా ప్రజలను వారి బతుకుల నుండి కదిలించరెవ్వరూ..!నాలుగు గోడల ఇంటిని,గొలుసుగా వచ్చే బంధాల్ని..పోగేసుకున్నపైసలను ఎవ్వరూ ముట్టుకోరు..ఏ క్షణమైనా బ్రద్దలయ్యే యుద్ధంలో కారణాలేవీ ఉండవు,ఆధిపత్యం తప్ప!దేగకన్ను వ్యూహాలు అనంతం.మనిషి జీవితం పనికి ఆహార పథకం.!ఈ చిన్న సమీకరణాల మాయలోనే బతుకులు తెల్లారతాయి.!యుద్ధమే చరిత్ర.అసువులు బాసిన అనంత జనకోటి వేసిన జీవనస్రవంతి భూత భవిష్యత్తు వర్తమానాల్లో సాగిపోతుంది.ఈ సాగే ప్రవాహంలో అనంత ఆత్మల ఘోష..సందేశం చెవియొగ్గి వినేవారెవరు?న్యాయం అధినేతలు రాసుకునే సొంత వ్యూహాలే!రాబోయే క్షిపణుల దాడికి ముందే తయారుగా ఉందాం..ఇల్లు సర్దుకుందాం..!! "-'ఆర్ద్ర'..

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలి

## కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీప దాస్ మున్షీ



దుండిగల్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీప దాస్ మున్షీ తెలియజేశారు. మంగళవారం ఛలో సిద్దిపేట కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీప దాస్ మున్షీని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివాసంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.

# ప్రహరీ గోడ నిర్మించాలని రైల్వే అధికారులకు వినతి పత్రం అందజేసిన డా. వై.రాజ్ కుమార్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఫలక్ నుమా రైల్వే స్టేషన్ దగ్గర కాళీమాత మందిరం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని జెడ్.ఆర్.యు.సి.సి రైల్వే బోర్డ్ సభ్యులు డా. వై రాజ్ కుమార్ రైల్వే అధికారి డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏ.శ్రీధర్ కి వినతిపత్రం సమర్పించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కొరకు మందిర పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను విన్నవించారు. వినతి పత్రం ఇచ్చిన వారితో కాళీమాత గుడి చైర్మన్ జగన్, బిజెపి నాయకులు పండరీనాథ్, జగదీష్, శ్రీనివాస్, నరసింహ మరియు హోం ప్రకాష్ పాల్గొన్నారు.

# నార్సింగి సి.ఐ.గా పదవీ బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ వేణు ముప్పాల



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్సింగి సి.ఐ.గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణారెడ్డిని మ్యాచ్ పాయింట్ ఫౌండర్ చైర్మన్ వేణు ముప్పాల మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్,హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ ఈనెల చివరి వారంలో జరిగే బాల,బాలికల బ్యాడ్మింటన్ పోటీలకు ముఖ్య అతిథిగా నార్సింగి సి.ఐ. హరికృష్ణారెడ్డిని ఆహ్వానించడం జరిగిందన్నారు. అందుకు సి.ఐ.గారు తప్పకుండా వస్తానని తగిన హామీ ఇచ్చినట్లు,ఆటలవల్ల పిల్లలకు,పెద్ద వాళ్ళకికూడా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఆటలవల్ల పిల్లలకు,పెద్ద వాళ్ళకి కూడా మానసిక ఉల్లాసం కలుగుతుందని,మేనేజర్ నాగేంద్ర,కోచ్‌లు రాము,శశి,సిద్ధు,గోవింద్,చంద్ర, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలి

## గవర్నర్ బండారు దత్తాత్రేయ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు పార్టీని మరింత చేరువ చేయడానికి మోడీ ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడానికి బిజెపి శ్రేణులు ఎల్లవేళలా కృాఎషి చేయాలని గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. మంగళవారం మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను చండిఘర్ లోని హర్యానా రాజ్ భవన్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుత రాష్ట్ర రాజకీయ అంశాలపై దత్తాత్రేయతో కూన శ్రీశైలం గౌడ్ చర్చించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ను రాజ్ భవన్ లో దత్తాత్రేయ ఆత్మీయంగా సత్కరించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్న ఎనుముల తిరుపతిరెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్ద అన్న గారైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుముల తిరుపతిరెడ్డిని మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ ఏర్పాటుకై ఉద్యోగులు తమ వంతు కృషి తప్పక చేస్తారని ఆయన హామీ ఇచ్చారు.



చర్లపల్లి డివిజన్ కి చెందిన పెద్దపల్లి రాజు కూతురు అభినవ్, హనీ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో మంగళవారం స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు.